Mana Telangana 01-06/06/17.

# కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

**ఎలక్ట్రానిక్ ట్యాక్సీలను ప్రారంభించిన మేయర్ రామ్మోహన్, హాజరైన ప్రభుత్వ సలహాదారులు పాపారావు, వివేక్‌లు**



మన తెలంగాణ/సిటీబ్యూరో: జిహెచ్ఎంసి వాహనాలను కాలుష్య రహితంగా చేస్తామని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మొదటిసారిగా ఎలక్ట్రానిక్ ట్యాక్సీలను ప్రారంభించింది. ఈ కాలుష్య రహిత ఇ - ట్యాక్సీలను మేయర్ రామ్మోహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు జి.వివేకానంద్, బి.వి.పాపారావు, జిహెచ్ఎంసి కమిషనర్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి, హైదరాబాద్ మెట్రోరైల్ ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో 45 లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయని, వీటి ద్వారా నగరం కాలుష్యమయంగా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో వాహనాల కాలుష్యాన్ని తగ్గించేందుకు తగిన ప్రయత్నాలు చేపట్టనున్నామని, అందులో భాగంగా జిహెచ్ఎంసిలో ఉన్న చెత్త తరలింపు వాహనాలు, ఇతర వాహనాలను కాలుష్య రహిత వాహనాలుగా రూపొందించేందుకు ప్రయత్నిస్తామని, అందుకుగాను ఇ-ట్యాక్సీ వాహనాల విధానాన్ని అధ్యయనం చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు మేయర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రామ్మోహన్ పిలుపునిచ్చారు. కాలుష్యంతో నిండిన ఢిల్లీ నగరాన్ని ప్రస్తావిస్తూ ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించేందుకు సీఎన్‌జి వాహనాలను ప్రవేశపెట్టారని, అయినప్పటికీ వాహనాల కాలుష్య నియంత్రణ పెద్దగా ప్రభావం చూపలేకపోయిందని అన్నారు. వీటన్నింటికి బ్యాటరీ, సూర్యరశ్మి ఆధారిత వాహనాలే పరిష్కారమని మేయర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాపారావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశంలోనే ముందజలో ఉన్న తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా మార్చడా నికి ఇ-ట్యాక్సీలాంటి వాహనాలు మరిన్ని రావా ల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. వివేకానంద్ మాట్లాడుతూ నగరంలో గణనీయంగా పెరిగిన కాలుష్యం వల్ల ఊరితిత్తుల సంబంధిత వ్యాధులు అధికమయ్యాయని అన్నారు. నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఇ - వ్యాన్‌ల మాదిరి కాలుష్య రహిత వాహనాలు గణనీయంగా రావా ల్సిన అవసరం ఉందన్నారు. జనార్ధన్‌రెడ్డి మాట్లా డుతూ ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించడం ద్వారా పర్యావరణహిత వాహనాలను రూపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్.వి. ఎస్.రెడ్డి మాట్లాడుతూ నగరంలో కాలు ష్యాన్ని తగ్గించడానికి ఆటోలను ఎలక్ట్రికల్ ట్యాక్సీ లుగా మార్చాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయరెడ్డి, గ్రీన్‌మిల్ ప్రతినిధులు సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.